నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నల్లగొండ

ఆదివారం 8 అక్టోబర్ 2023 | SUNDAY, OCTOBER 8, 2023 | NALGONDA | పేజీలు PAGES : 12

ఒక్కటి కాదు, రెండు కాదు.. నిత్యం పదుల్లో కార్యక్రమాలు.. అలసట లేదు.. విరామం తెలియదు. రేయింబవళ్లు సుడిగాలి పర్యటనలు. తొమ్మిదిన్నరేండ్లలో సూర్యాపేటనుఅభివృద్ధికి చిరునామాగా మార్చిన మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఇటీవల మరిన్ని కొత్త పనులపై దృష్టి సారించారు. దాదాపు నెల రోజుల నుంచి విశ్రాంతి లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. సంక్షేమ పథకాల పంపిణీతో నిత్యం నియోజక వర్గ ప్రజల మధ్యే ఉంటున్నారు. తాజాగా ఐదు రోజుల నుంచి సూర్యాపేట నియోజకవ ర్గంలో సుడిగాలి పర్యటనలు చేస్తూ వందల కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలేవీ పెండింగ్‌లో లేకపోయినా.. అంతకుమిం చిన ప్రగతిని సూర్యాపేట ముందుంచేందుకు పరితపిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత సూర్యాపేట నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమానికి దాదాపు రూ.7500 కోట్లు ఖర్చు చేయగా.. ఈ నెల రోజుల్లోనే 1,500 కోట్ల రూపాయల పనులకు శంకుస్థాపనలు చేయడం విశేషం. ఎన్నికలు సమీపిస్తున్న వేళ మంత్రి పర్యటనలతో బీఆర్‌ఎస్ శ్రేణుల్లో జోష్ కనిపిస్తుండగా.. విపక్షాల్లో వణుకు మొదలైంది.


– సూర్యాపేట, అక్టోబర్ 7 (నమస్తే తెలంగాణ)

- ఐదు రోజులుగా సూర్యాపేట నియోజకవర్గంలో మంత్రి సుడిగాలి పర్యటనలు
- పెండింగ్ పనుల్లేవు.. కొత్తవి పూర్తి చేసేందుకే తాపత్రయం
- సబ్బండ వర్గాలకు సమన్యాయం జరుగాలన్న సంకల్పం
- బీఆర్‌ఎస్ శ్రేణుల్లో ఫుల్ జోష్.. విపక్షాల్లో వణుకు

# జనం మధ్యే జగదీశ్‌రెడ్డి

## అలసట లేదు.. విరామం తెలియదు

మధ్య పేజీల్లో..



ఎడమ కాల్వ హెడ్‌రెగ్యులేటర్ వద్ద బటన్ నొక్కి నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే నోముల భగత్

IVలో..

## సాగర్ ఎడమ కాల్వకు నీటి విడుదల

### ప్రారంభించిన ఎమ్మెల్యే నోముల భగత్



ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు నాగార్జున సాగర్ ఎడమ కాల్వకు శనివారం నీటిని విడుదల చేశారు. నందికొండ పొట్టిచెలిమె సమీపంలోని ఎడమ కాల్వ హెడ్ రెగ్యులేటర్ వద్ద ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ పూజలు నిర్వహించి నీటి విడుదలను ప్రారంభించారు. రోజుకు 0.5 టీఎంసీ చొప్పున 10 రోజులపాటు 5 టీఎంసీల నీటిని విడుదల చేయనున్నట్లు ఎన్ఎస్‌పీ అధికారులు తెలిపారు. రైతులు నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు.

– నందికొండ, అక్టోబర్ 7



పెన్‌పహాడ్ మండలం దోసపహాడ్‌లో డబుల్ బెడ్రూమ్ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

# సీఎం కేసీఆర్ పాలన తెలంగాణకు స్వర్ణయుగం

- ఆత్మగౌరవ సౌదాలుగా కుల సంఘ భవనాలు
- వృత్తులకు పునరుజ్జీవం పోసింది సీఎం కేసీఆరే
- సబ్బండ వర్గాలకు ఆర్థిక చేయూత
- రాజకీయంగానూ పదవులిచ్చి సముచిత గౌరవం
- అందరి బాగు కోరే ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మరోమారు ఆశీర్వదించాలి
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి
- కేసారంలో కుల, వృత్తి సంఘాల సంక్షేమ భవనాలు, దోసపహాడ్‌లో డబుల్ బెడ్రూమ్ ఇండ్లకు శంకుస్థాపన

'స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన తెలంగాణకు స్వర్ణయుగాన్ని తెచ్చింది. 2014కు ముందు అచేతనంగా మారిన కుల సంఘాలు, వృత్తులకు జీవం పోసింది సీఎం కేసీఆరే. వృత్తిదారులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ముఖ్యమంత్రి ఎంతో కృషి చేస్తున్నారు' అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట మండలంలోని కేసారం గ్రామ సమీపంలో బట్రాజు, మేదరి, రజక సంఘాల కమ్యూనిటీ హాళ్లు, మొబైల్ షాప్స్ అసోసియేషన్ భవన నిర్మాణాలకు, పెన్‌పహాడ్ మండలంలోని దోసపహాడ్‌లో వంద డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణాలకు శనివారం శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడక ముందు కరువు కాటకాలతో అలమటించిన సూర్యాపేట నేడు దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా అవతరించింద న్నారు. అందరి బాగు కోరే బీఆర్‌ఎస్‌ను మరోమారు ఆశీర్వదించి కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని ప్రజలను కోరారు.

– సూర్యాపేట రూరల్, అక్టోబర్ 7

# దళితబంధు రెండో విడుతకు రంగం సిద్ధం

### నల్లగొండ నియోజకవర్గంలో లబ్ధిదారుల ఎంపిక పూర్తి

- యూనిట్ల ఎంపికపై నేడు అవగాహన సదస్సు
- మిగతా నియోజకవర్గాల్లో కొనసాగుతున్న ఎంపిక ప్రక్రియ
- ఈ విడుతలో ప్రతి నియోజకవర్గానికి 1,100 చొప్పున 5,700 కుటుంబాలకు ఆర్థిక సాయం
- ఇప్పటికే 1,261 మంది డేటా ఆన్‌లైన్




దళితుల ఆర్థిక బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దళిత బంధు పథకం తీసుకొచ్చింది. ఈ పథకం ద్వారా ప్రతి దళిత కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సాయం అందిస్తున్నది. ఇప్పటికే తొలి విడుతలో నియోజకవర్గానికి వంద చొప్పున జిల్లాలో 518 మందికి యూనిట్లు కేటాయించగా.. రెండో విడుత అందించేందుకు జిల్లా అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తున్నది. ఈ సారి ప్రతి నియోజకవర్గానికి 1100 మందికి ఇవ్వనుండగా, లబ్ధిదారుల ఎంపిక కొనసాగుతున్నది. నల్లగొండ నియోజకవ ర్గంలో లబ్ధిదారుల ఎంపిక పూర్తికాగా.. ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఆదివారం అవగాహన సదస్సు నిర్వహిస్తున్నారు. వారం, పది రోజుల్లో యూనిట్లు గ్రౌండింగ్ చేసి లబ్ధిదారులకు అందజేయనున్నారు. మిగతా నియోజకవర్గాల్లోనూ లబ్ధిదారుల ఎంపిక నేడో రేపో పూర్తి చేయనున్నారు. ఆయా నియోజకవర్గాల్లో వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేస్తుండగా ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.35 కోట్లు విడుదల చేసింది. ఆన్‌లైన్ ఆధారంగా ఈ నిధుల విడుదల జరుగనున్నది.

– నల్లగొండ, అక్టోబర్ 7

IVలో..

# సోలిపురం వంతెనకు ₹4 కోట్లు

తీరనున్న వాగు కష్టాలు

- నెరవేరుతున్న ఎన్నికల హామీ
- దశాబ్దాల ఇక్కట్లకు మోక్షం
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

మునుగోడు ఉప ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుతున్నాయి. తాజాగా మునుగోడు మండలంలోని సోలిపురం గ్రామస్తుల దశాబ్దాల కల అయిన వంతెన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి కృషితో రూ.404.50లక్షలు మంజూరు చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఏండ్ల నాటి ఇబ్బందులను తీర్చిన సర్కారుకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

– మునుగోడు, అక్టోబర్ 7

7లో..



కళాభారతి నమూనా చిత్రం

# నల్లగొండ కళాభారతికి రూ.93కోట్లు

- నిధులు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ
- ఈ నెల 2న శంకుస్థాపన చేసిన మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి

3లో..